# శ్రీశైల మల్లన్న సన్నిదికి.. పోటేత్తిన భక్తజనం

**శ్రీశైలంప్రాజేక్టు, మార్చి31, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భకు_ు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భకు_ల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దీతో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.




# కర్నూలు | నంద్యాల వార్త

1 ఏప్రిల్ , 2024 | సోమవారం | పేజీలు 4




ప్రజల మద్దతు కోసమే ప్రజాగళం కార్యక్రమంతో ఎన్నికల వేడి వచ్చేసింది.వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లే రోజులు దగ్గరకు వచ్చిందని, ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. సామాజిక న్యాయం చేసేది టిడిపినేనని ఎమ్మిగనూరు ప్రజాగళం సభలో ఆయన వ్యాఖ్యానించారు. బివి.మోహన్ రెడ్డి మా కుటుంబానికి అత్యంత ఆప్తుడు. ఆయన ఎమ్మిగనూరుకి ఎన్నో సేవలు అందించారు. ఆ ఒరవడిని కొనసాగించేందుకు జయనాగేశ్వర రెడ్డి ఉన్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ప్రజల అభిప్రాయం అర్థమైందన్నారు.ఎన్నికల ఫలితాలు కనిపిస్తున్నాయని..మే 13న లాంఛనమేనన్నారు. నా జీవితంలో ఇంత ఉత్సాహం, కసి ఎప్పుడూ చూడలేదని 1994లో ఇంత కసి చూశానన్నారు. ఫ్యాన్ ముక్కలై డస్ట్ బిన్‌లోకి పోవడం ఖాయమన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి అయినా పెట్టాడా అంటూ ప్రశ్నించారు. కర్నూలు పార్లమెంట్ బాగా వెనుకబడిందన్నారు. రాయలసీమకు 12వేల కోట్ల ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు చేశానన్నారు. తాగడానికి నీళ్లు లేవు, అభివృద్ధి లేదని..రాయలసీమలో 102 ప్రాజెక్టులు రద్దు చేశారని, ఎత్తిపోతలు అన్ని పాడయ్యాయన్నారు. గురురాఘవేంద్ర లిఫ్ట్ పనిచేయడం లేదన్నారు. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్, గోదావరి జిల్లాలకు ప్రజలు వలస వెళ్తున్నారన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అంటూ చంద్రబాబు విమర్శించారు. యువతను ఆదుకునే భాధ్యత తనదని..టిడిపి పేదవాళ్ల పార్టీ అని. .మీతోనే ఉంటామన్నారు. బీసి నినాదం టిడిపి డిఎన్‌ఏలోనే ఉందన్నారు.

• వివరాలు 2లో

- కోట్లు సంపాదన ఉన్న నాయకురాలు,నాయకులు పేదవాళ్లంటా..?
- టిడిపి పేదల పక్ష.. వైసిపి భూస్వాములు, పెత్తందారుల పక్షం
- చట్టపరంగా కులగణన.. దామాషా ప్రకారం నిధులు ఖర్చు
- సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమ దశ.. దిశ మారుస్తాం
- చివరి ఆయకట్టుకూ సాగునీరందించి వలసలు నివారిస్తాం
- టిడిపి అధికారంలోకి వస్తే..రూ.4వేలు పింఛన్
- కురువలను ఎస్సీలుగా, బోయలను ఎస్టీలుగా చేర్చాలన్న కోరిక నెరవేరుస్తా

*ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:*



# జగన్ ఇంటికి వెళ్లే రోజులు.. దగ్గరపడ్డాయి..!

## గుర్తింపు ఇవ్వని టీడీపీపై..
## తిరుగుబాటుకు సిద్ధం..!

- సమీక్షా సమావేశంలో వెల్లడి
- హాజరైన నియోజకవర్గ స్థాయి టీడీపీ శ్రేణులు
- రెండు రోజుల వ్యవధి ఇవ్వాలని కోరిన పరిశీలకులు



**పార్టీలో గుర్తింపు లభించక పోతే తిరుగుబాటుకు సిద్ధం అని కోడుమూరు నియోజవర్గంలోని టీడీపీ శ్రేణులంతా ఒక తాటిపైకి వచ్చారు. ఈ మేరకు ఆదివారం నియోజవర్గంలోని కోడుమూరు, గూడూరు,సి.బెళగల్,కర్నూలు మండలాల్లోని టీడీపీ శ్రేణులంతా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర టీడీపీ పరిశీలకులు శ్రీనివాసమూర్తి హజరయ్యారు. ఈ సమావేశంలో టీడీపీలోని ఒక వర్గం చెందిన క్యాడర్‌ను ఏ మాత్రం గుర్తించడం లేదని, ఆ వర్గం నుంచి తమకు ఇంత వరకు పిలుపు రాలేదు, ఇలాంటప్పడు తామంతా పార్టీలో ఎందుకు కొనసాగాలని మరి కొంత మంది టీడీపీ నాయకులు సమావేశం దృష్టికి తెచ్చారు.**

**కోడుమూరు, మార్చి 31, ప్రభాతవార్త ః**

తామంతా టీడీపీలో ఉన్నప్పటికీ ప్రస్తుతం కోడుమూరు అసెంబ్లీ స్థానంకు టీడీపీ నుంచి పోటీ చేసిన బొగ్గుల దస్తగిరి నుంచి కానీ, ఆ వర్గం నేత నుంచి కానీ తమకు ఎలాంటి పిలుపు రావడం లేదని విషయంపై తీవ్ర స్థాయిలో చర్చలు జరిగాయి. ఇలా ఈ సమావేశంలో ఎవరికి వారు వారి సందేహాలను వ్యక్తం పరుసూ_ పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వక పోతే తామెందుకు ఉండాలని కూడా చర్చ సాగింది. చివరగా కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జు ఆకేపోగు ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను 30 ఏళ్ల నుంచి టీడీపీ కోసం ఎంతో శ్రమించాను అయినా తనను పార్టీ నుంచి గుర్తింపు రాలేదు, అంతే గాక ప్రస్తుతం బరిలో దిగిన అభ్యర్థి కూడా తనను ఇంత వరకు సంప్రదించలేదని, ఇలాంటి పరిణామంపై తాను వచ్చె ఎన్నికల్లో టీడీపీ నుంచే తిరుగుబాటు చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తానని తెగేసి చెప్పారు. ఇలా ఎవరికి వారు వారి సందేహాలను టీడీపీ శ్రేణులు అంతా వ్యక్తం చేయడంతో ఈ విషయంపై పరిశీలకుడు శ్రీనివాసమూర్తి ఇక్కడి విషయాలపై తాను టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకుపోతానని, తనకు రెండు రోజులు వ్యవధి ఇవ్వాలని కోరడం జరిగింది. మొత్తం కోడుమూరు నియోజక వర్గంలో నెలకొన్న వర్గ పోరు రాజకీయాల వల్ల వచ్చే ఎన్నికల్లో ఈ గ్రూపు అంతా ఒకటి కాక పోతే వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు ఓటమిలపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి.

## జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం-బైరెడ్డి

### స్థానికేతరులను ఓడిద్దాం..

**నంద్యాల, మార్చి 31,ప్రభాతవార్తప్రతినిధి**

ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో చేసిన తప్పులే అయన మెడకు ఊరితాడులాగా చుట్టుకుని కూలిపోతున్నాడని జగన్‌ను ఓటమి భయం వెంటాడుతుందని మాజీ యంయల్‌ఎ బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. అదివారము నంద్యాల పట్టణంలో టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంను మాజీ యంయల్‌ఎ బైరెడ్డి రాజశేఖరెడ్డి యన్‌యండి ఫరూక్, జిల్లా అద్యక్షులు రాజశేఖరుతో కలిసి ప్రారంబించారు. ఈసందర్బముగా బైరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్టం అబివృద్దిలో 30ఏళ్ల వెనక్కు వెళ్లిందన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కూలిపోతుందని దేశలో రాష్టంలో యన్‌డిఎ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడముఖాయయని చంద్రబాబు నాయుడు మళ్లి ముఖ్యమంత్రి అవబోతున్నాడని అయన చెప్పారు. నంద్యాలపార్లమెంటు అభ్యర్థి డాకట్రు బైరెడ్డి శబరి ,ఏడు అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు బారీ మెజార్టితో గెలువబోతున్నారని బైరెడ్డి అన్నారు. ఈ ఐదేళ్లు జగన్ అడ్డగోలుగా రాష్టసంపదను దోచుకుని విదేశాలక ు తరలిపోయందుకు సిద్దంగా ఉన్నారని బైరెడ్డి అరోపించారు. స్థానికేతర అసెంబ్లీ వైసిపి అభ్యర్థులను ఓడిద్దామని రాజకీయ విలువలు పాటించకుండా డబ్బు అహాంకారముతో శిల్పా కుటుంబము శిల్పా పోల్పా అంటూ విర్రవీగుతున్నారని శిల్పా పోల్పాకు నంద్యాల శ్రీశైలం నియోజక వర్గాంలోప్రజలే అడ్డుకట్టు వేయబోతున్నారని బైరెడ్డి అన్నారు. నంద్యాల యంపి పోచా బ్రహ్మానందరెడ్డి ఐదేళ్లు ప్రజల సమస్యలు విస్మరించి ధనార్జనే ద్యేయంగా ఉంటూ ప్రజలకు యంపి ఎవరు అంటే తెలియికుండా ఉన్నారని మళ్లి అయనే యంపిగా పోటీ చేస్తున్నాడని నంద్యాల జిల్లా ప్రజలు పోచాను ఓడించాడానికి సిద్దంగాఉన్నారని బైరెడ్డి అన్నారు. రాయలసీమ అబివృద్దికి అహర్నిశలు ఉద్యమిస్తున్న బైరెడ్డి రాజశేఖరెడ్డి కూతరు బైరెడ్డి శబరి యంగా నంద్యాల యన్‌యండి ఫరూక్‌ను ఎమ్మెయల్‌ఎ గా గెలిపించే బాద్యత టిడిపి కార్యకర_లు నాయకలతో పాటు ప్రజలపై ఉందని జిల్లా అద ్యక్షులు రాజశేఖరు అన్నారు. ఈ కార్యక్రమలంఓ ఎవి సుబ్బారెడ్డి తాతిరెడ్డి తులసిరెడ్డి ఎవిఅర్ ప్రసాదు, శివనాగిరెడ్డి నరహరని విశ్వనాదరెడ్డి పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల, 31, ప్రభాతవార్తప్రతినిధి :**



నిత్యావసర సేవలు అందించే 33 విబాగాల వారికి పోస్టల బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయము కల్పిస్తున్నామని దానిని సద్విని యోగము చేసుకోవాలని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు 2o24కు సంబదించి ఎన్నికల విదుల్లో పాలొ ్గనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని దానిని ఉపయోగించుకోవాలని చెప్పారు. వివిద విబాగాల్లో ఉంటూ పోలింగు రోజున ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని అర్హులైన అయా విబాగాల కు చెందిన వారు సద్వినియోగము చేసుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో లోక్ సభ,అసెంబ్లీ ఎన్నికుల జరుగతున్న నేపద్యములో కేంద్ర ఎని ంనకల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించేకునే అరుహ్వతవున్న విబాగాల వివరానలు వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగ నోడల్ అదికారి ని నియమించడముతో పాటు పోస్టల్‌బ్యాలెట్ కి సంబందించిన ఫారం 12 డిలను అందుబాటులోఉంచడము జరిగిందన్నారు. ఇందుల కోసం జిల్లాఓ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అదికారిగా ఎపిఎంఐపి పిడి శివసత్యనారాయణ ,సహాయ నోడల్ అదికారి డిపిఓ మంజులవాణిని నియమించడము జరిగిందన్నారు. సదరు నోడల్ అదాకారులు సంబందింతో ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యము గురించ్బిఇ తెలియజేస్తారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేప అవకాశము కల్పించిన విబాగాలు

1 మెట్రో 2,రైల్వే రవాణా (ప్రయాణిలకులు సరుకురవాణా) యసేవలు 3 పోలింగు రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమీషన్ అమోదముతో అదికార లేలు జారీ పొందిన మీడియా వ్యక్తుఉలు విద్యుత్ శాఖ, బియస్‌యన్‌యల్ పోస్టల్ టెలిగ్రామ్ దూరదర్శన్ అలిండియా రేడియో రాష్ట్ర మిల్క్ యూనియన్ మిల్క్ అపరేటివ్ సొసైటీలు అరోగ్యశాఖ, పుడ్ అర్పరేషన్ డిపార్మెంట్ విమానయానం రోడ్డు రవాణా సంస్థ అగ్నిమాపకసేవలు ట్రాపిక్ పోలీసులు, అంబులెన్సు సేవలు షిప్పింగ్ ఫైరుఫోర్సు జైళ్లు ఎక్సైజ్‌శాఖ, వాటఱ అథార్టి ట్రెజరీ సర్విసు, అటవీశాఖ, సమాచార శాఖ, ప్రజాసంబందాలశాఖ, పోలీసు, పౌర రక్షన్ హోంగార్డులు,అమార పౌరసరఫరా వినియోగదారుల వ్యవహారా శాఖ, ఎనర్జీ(పవర్) ఎయిర్ఫోర్స్ అతార్టి అన్‌ఇండియా ప్రెస్‌ఇన్ఫర్మేషన్‌బ్యూరో డిపార్టుమెంటు అఫ్,పిడిబ్యడి నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటరు ్ల విపత్తునిర్వహణ శాఖలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యము కల్పిస్తామన్నారు..

### సాంప్రదాయలను మట్టి కరిపించేదే..
## 'ఏప్రిల్ ఫూల్'..

- భారతీయులను వెర్రోళ్లను చేసే ఆంగ్లయుల పన్నాగమే 'ఏప్రిల్ ఫూల్'.




**కోసిగి, మార్చి 31, ప్రభాతవార్త :**

భారతదేశంలో పాటిస్తున్న సాంప్రదాయలను మట్టి కరిపించేందుకు నాడు ఆంగ్లేయులు చేసిన పన్నాగమే ఏప్రిల్‌ఫూల్.. ముఖ్యంగా యావత్ భారతజాతిని వెర్రోళ్లగా చిత్రికరించేందుకు జరిగిన పన్నాగంతో పుట్టుకొచ్చిందే ఈ ఏప్రిల్ ఫూల్ పదం..1564 సంవత్సరంలో అప్పటి పోప్ తీర్మానంతో జనవరి 1వ తేదిని నూతన సంవత్సరంగా పరిగణించబడింది. అప్పటికీ యుగాలుగా మన జాతి ఉగాదిని కొత్త ఏడాదిగా ఆచరించుకుంటూ వచ్చింది. సమస్త భారతీయులు వెర్రిబాగులోళ్లు కావాలని ఈ పరిణామం జరిగినట్లు తెలుస్తోంది..దీన్ని ప్రశ్నించే వాళ్లని ఫూల్స్‌గా పిలవాలని సదరు పోప్ సలహా ఇవ్వడంతో ప్రతి ఆంగ్లేయుడూ ఎదురైన ప్రతి భారతీయుడ్ని ఫూల్‌గా వ్యవహరించడం మొదలుపెట్టాడు. బహుళ శుద్ధ పాడ్యమిని ఎందుకు మార్చారని అడిగేలోపే నాటి పండుగ రోజైన ఏప్రిల్ 1వ తేదిని ఫూల్స్ డే అని అధికారిక ప్రకటన చేసేశారు. మనల్ని ఫూల్స్ చేసిన ఆ ప్రక్రియను మనకు తెలియకుండా మనమే కొనసాగిస్తున్నాం..ఏప్రిల్ ఫూల్ అనిపించకుంేవాడే కాదు ఆ పదాన్ని ఆరోజు అనే ప్రతి భారతీయుడు"ఫూల్" గా పరిగణించబడుతాడు..

అందుకే ఆ దరిద్రపు ఆచారాన్ని మానేయాలి..ఏప్రిల్ ఫూల్ అనే పదంతో 1వ తేదిన ప్రతి ఒక్కరిని మనమే ఫూల్ చేస్తుంటాం..అంటే ఆ పదం పలికి మనమే సంప్రదాయాన్ని పక్కకు నెట్టి ఫూల్‌గానే మిగులుతున్నాం.. అందుకే ఎవరిని ఫూల్ చేయకండి..మీరు ఫూల్ కాకండి..సంప్రదాయాలను గౌరవిద్దాం.. సాంప్రదాయబద్దంగా నడుద్దాం..భారతజాతి ఉన్నతికి సహకారం అందిద్దాం..

## ఆటోటైరు పేలి.. రోజువారి కూలీలు.. ఇద్దరు మృతి..!

- మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీదేవి



**మద్దికెర, మార్చి 31, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో కోతులు మాను దగ్గరలో ఏపి 39టిఈ9578నంబరు గల టాటాఏసి రోజువారి కూలీలు చిప్పగిరి మండలంలో ఎండు మిరపకాయలు తెంపడానికి వెళ్లి వస్తుండేవారు అయితే ఆదివారం మద్యాహ్నాం సమయంలో ఒక్కసారిగా ఆటోటైరు పగలడంతో విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టి ఎగిరి పడడంతో ఇద్దరు కూలీలు ఆదిలక్ష్మి ,సంజమ్మలు అక్కడికక్కడే మృతిచెం దారు. తీవ్ర గాయాలైన 21మంది కూలీలను గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఇతర ప్రైవేటు ఆసుపత్రు లలో చికిత్స పొందుతు న్నారు. వీరిలో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో పాటు నలుగురిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని సమాచారం. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్‌బాబు దర్యాప్తు చేపట్టారు. ఇంత ఘోరంగా దుర్ఘటన జరగ డంతో గ్రామంలో విషాదచాయలు అలముకు న్నాయి. విషయం తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హుటాహుటిన కర్నూలు నుంచి బయలుదేరి గుంతకల్ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి మృతిచెందిన గొల్ల సంజమ్మ,ఆదిలక్ష్మి మరియు క్షతగాత్రులను పరామర్శించి అక్కడి నుంచి లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మరికొంత మంది భాదితులను కూడా పరామర్శించారు. పరామర్శించిన వారిలో మురలీరెడ్డి,రేలంపాడు వెంకటేశ్వర్లు, మల్లికార్జున యాదవ్,బండారి అంజి తదితరులున్నారు.



# జగన్ ఇంటికెళ్లే రోజులు దగ్గర పడ్డాయి..!

(మొదటి పేజీ తరువాయి ) :
బుట్టా రేణుక పేద మహిళ అంటూ జగన్ రెడ్డి ప్రకటించారు. 2014లోనే ఆమె ఆస్తి కోట్లలో ఉందని..బీవై రామయ్య పేదవాడంట అంటా.? చంద్రబాబు ఎద్దేవా చేశారు. మంత్రాలయంలో రెడ్లు పేదవాడంటా..మరి ఇసుక, దేవుణ్ణి ఏవరు మింగేశారని విమర్శించారు. ఆదోనిలో వలసపక్షి ఉన్నారు.మంత్రాయం, ఆదోని, గుంతకల్లులోను వీళ్లు షాడోలుగా ఉంటారు. సాయి ప్రతాప్ రెడ్డి ఎక్కడ నుంచి వచ్చారు. 1983లో వాళ్ల నాన్న కూడా టిడిపిలోనే ఉండేవారు. యుద్దాల్లో సామంత రాజును చంపేసి రాజ్యాన్ని పంచుకున్నట్లుగా వీళ్లు ఇక్కడ నాయకులను అణగదొక్కి దోచుకుంటున్నారని తెలిపారు. భూస్వాములు, పెత్తందార్లు, రౌడీల పార్టీ వైసిపి అని ఆయన అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇంటి వద్దనే రూ.4వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లు కాకుండా వేరే వాళ్లతో ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయించాలన్నారు. బీసీలకు అన్యాయం జరిగింది.. కురువలను ఎస్సీలుగా, బోయలను ఎస్టీలుగా చేర్చాలన్న కోరిక నెరవేరుస్తామన్నారు. చేనేతలు ఎమ్మిగనూరులో ఎక్కువగా ఉన్నారని..చేనేతలకు 200, 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణ, గోదావరి అనుసంధానం చేస్తామని.. గోదావరి జలాలు రాయలసీమకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని చంద్రబాబు హామీలు గుప్పించారు. జగన్ ఐదేళ్ల సీఎంగా ఉన్నా డిఎస్సీ ఎందుకు ఇవ్వలేదన్నారు. ఈ ముఖ్యమంత్రి ఫేక్ ఫెలో, ఎందుకు పనిరాని దద్దమ్మ, హూ కిల్ బాబాయ్.?అని అడుగుతున్నాను. గొడ్డలి వేటు ఎవరిదో అర్థమయ్యిందా.? చంపిన వాళ్లకు ఎంపీ సీటు, చనిపోయిన బాధితులపై కేసులా..? స్వయానా చెల్లినే ఇబ్బందులకు గురి చేసిన ఇలాంటి నాయకులు ముఖ్యమంత్రులు అవుతారని ఎవ్వరూ ఊహించలేదన్నారు. బీజేపి తాత్కలిక ఒప్పందం అంటూ నాపై ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. టెక్నాలజీని తప్పుడు వార్తలకు చేరవేస్తున్నారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా మోసం చేసే మోసగాళ్లు వచ్చారన్నారు. ఒక సామాన్యమైన వ్యక్తి, ఒక ఎంపిటీసిగా గెలిచిన వ్యక్తి, కురబల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి పంచలింగాల నాగరాజును ఎంపీగా ప్రకటించామన్నారు. మంత్రాలయంలో రాఘవేంద్ర రెడ్డి అనే బోయ కులస్థుడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించామన్నారు. ఆలూరులో ఒక లింగాయత్ కులానికి చెందిన వీరభద్ర గౌడ్‌ను ప్రకటించమన్నారు. బీజేపి కూడా ఆదోని నుంచి బోయ వర్గానికి చెందిన పార్థసారధిని ప్రకటించిందన్నారు. కర్నూలు వైశ్య, కొడుమూరులో మాదిగ వర్గానికి చెందిన ఎస్సీలకు ఇచ్చామన్నారు. హైదరాబాద్, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీలు పెట్టాం. ఉర్దూనూ రెండో భాషాగా పెట్టాం. రంజాన్ తోఫాలు అందించాం. ముస్లింలకు ఎక్కువగా నిధులు ఖర్చు పెట్టాం. దుల్హన్ పథకం ద్వారా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయించాం. దుకాన్, మకాన్ ద్వారా షాపులు ఇచ్చాం. మౌజన్, ఇమాంలకు గౌరవ వేతనం అందించామన్నారు. మా పిల్లల భవిష్యత్ నువ్వే చంద్రన్న అంటూ ముస్లింలు కోరుతూ మూడు పార్టీలు కదిలివస్తున్నాయన్నారు. నవరత్నాలు తొమ్మిది అయితే..టిడిపి అమలు చేసినవి దాదాపు 100 పథకాలు అన్నారు. అన్న క్యాంటీన్ ఇప్పుడు ఉందా..? పేదవాడిని కడుపు మాడ్చాలని అనుకుంటారా.? పేద వాళ్లకు రూ.5లకే అన్నం పెట్టాం. తమిళనాడు, కర్నాటకలో ప్రభుత్వాలు అన్నంపెట్టే క్యాంటీన్లు కొనసాగించారు. కానీ ఏపిలో ఎందుకు రద్దు చేశారన్నారు. టిడిపి హయంలో మద్యం సీసా రూ.60 అయితే నేడు రూ.200 పెరిగింది. రూ.140 పెరిగిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి, ఒక క్వార్టర్ రోజు తాగితే ఏడాదికి అయ్యే ఖర్చు రూ.30వేలు, అదే రెండు క్వార్టర్లు అయితే 60 వేలు ఇలా మందుబాబుల జేబులు గుల్ల చేయడంతో పాటు మీ ఆరోగాన్ని నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. మద్యపాన నిషేదం చేస్తేనే ఓటు అడుగుతానన్నాడు..మరి మద్యపాన నిషేదం చెయ్యకుండా మళ్లీ ఎందుకు ఓటు అడిగేందుకు వస్తున్నాడని ప్రశ్నించాడు. డ్వాక్రా సంఘాలు, ఆస్తిలో సమాన హక్కు, కాలేజిల్లో, స్కూళ్లలో 33 శాతం, వంట గ్యాస్ ఇచ్చింది టిడిపినే. ఏపి ఆడబిడ్డలు ప్రపంచానికే ఆదర్శం చేస్తానన్నారు. ఒట్టిట్టి బటన్ కాదు నిజమైన బటన్ నొక్కుతా, 18 ఏళ్లు పై బడిన ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఇద్దరుంటే రూ.3వేలు, ముగ్గురుంటే రూ.4,500, నలుగురుంటే రూ.6వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక బిడ్డ ఉంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే రూ.45వేలు, నలుగురుంటే రూ.60వేలు ఇస్తామన్నారు. నేను దీపం పెడితే..జగన్ రెడ్డి దీపం ఆర్పేశాడన్నారు. ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం కలి ్పస్తామన్నారు. యువతను జగన్ రెడ్డి బురిడి కొట్టిస్తున్నారు. 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత టిడిపిది..జాబు రావాలంటే..బాబు రావాలి.. గంజాయి రావాలంటే జగన్ రావాలని యువతకు పిలుపునిచ్చారు. ఐదేళ్లలో వైసిపి అవినీతిలో కూరుకుపోయిందని..ప్రక్షాళన చేసి, విచారణ చేయించి, చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. తాను మంచి డ్రైవర్‌నని, తన బస్సు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలను అడిగారు. గేమ్ ఈజ్ ఓవర్, ఓటమి అన్‌స్టాపబుల్..ఎవరైనా అడ్డు వస్తే సైకిల్ తో తొక్కుకుంటూ పోతామన్నారు. కావున ప్రజలు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీ అధికారంలోకి రావాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా, నియోజక వర్గాల నుంచి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికల్లో వైకాపాను ఓడిస్తాం-ఎమ్మార్పీఎస్

వెల్దుర్తి, మార్చి31,ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో వైకాపాను ఓడిస్తామని కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ అన్నారు.ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై వ్యతిరేకంగా మాట్లాడడం,ఈ అంశం సుప్రీంకోర్టులో విచారణకు రాగా ఏపి ప్రభుత్వం నుంచి లాయర్‌ను నియమించకపోవడం జరిగిందని ఇందుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ ఆదేశాల మేరకు ఏపిలోని అన్ని జిల్లా మండల కేంద్రాల్లో విలేఖరుల సమావేశం నిర్వహించాలన్నారు.ఇందులో భాగంగానే ఆదివారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాయకంటి దేవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ,ఉపకులాల చివరి ఆకాంక్ష ఈ పోరాటంలో భాగంగా ఎమార్పీఎస్ గత 30 సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటం చేసిందన్నారు.రాబోవు ఎన్నికలకు సంబంధించి యన్‌డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎస్సీలకు 29 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిందన్నారు.గుంటూరు కార్యవర్గ సమావేశానికి అనుమతులు ఇవ్వకుండా మాదిగలను ఈ ప్రభుత్వం అవమానపరచిందన్నారు.ఇందుకు రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్‌పి మండల అధ్యక్షులు దేవదానం,ఎర్రబజారు,జిల్లానాయకులు నాయకంటి గిడ్డయ్య,ఐజయ్య,హరి,సరేంద్ర,అంజి,సాలురాజు,బజారు,అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పునరుత్తాన పండుగ

**వెలుగోడు,మార్చి 31,ప్రభాతవార్త:** శుభ శుక్రవారం నాడు ఏసుక్రీస్తు శిలువలో మానవాళి పాపము నిమిత్తమై మరణించి ఆదివారం పునరుత్తానుడై తిరిగి లేచాడని ఆయన తిరిగి లేయడం ద్వారా మానవాళికి నిరీక్షణ కలగని పాపము విషయమై చనిపోయి నీతి విషయమై తిరిగి జన్మించాడని సిఎస్ఐ డిన్నరీ చైర్మన్ మేకల రాజేంద్రబాబు తెలిపారు. క్రైస్తవులు అందరు వివిధ సంఘాలలో ఘనంగా పురుద్దాన పండుగను జరుపుకున్నారు. 40 రోజులు ఉపవాస దినాలు ఉండి శుక్రవారం నాడు క్రీస్తు విలువలో మరణించిన సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించుకొని ఆదివారం ఆయన తిరిగి లేచాడని ఆయన తెలిపారు. పట్టణంలోని అన్ని చర్చిలందు ఆయా సంఘల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులు డివిజన్ కేంద్రాల్లో నిర్వహించాలి

**ఆదోని రూరల్,మార్చి 31,ప్రభాతవార్త :** పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులు డివిజన్ కేంద్రాలలో నిర్వహించాలని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ బి మహదేవప్ప అన్నారు. ఆదివారం కౌతాళం,ఆదోని ముఖ్య కార్యకర్తలు,నాయకుల సమావేశం స్థానిక ఎస్‌టియు భవన్‌లో జరిగింది. ఈ సమావేశం ఎస్‌టియు మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులను జిల్లా కేంద్రాలలో నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయ,ఉద్యోగులు తీవ్రంగా




ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా నలుమూలల నుండి వ్యవప్రయాసాలకోర్చి ప్రయాణం చేసి శిక్షణా తరగతులకు హాజరు కావడంతో తీవ్ర ఇబ ్బందులకు గురవుతున్నారన్నారు. కావున డివిజన్ కేంద్రాలలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వెంకోబ,సత్యన్న,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు,మండల అధ్యక్షుడు రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి,మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## యువకవి రాజశేఖర్‌కు పురస్కారం

**ఆలూరు,మార్చి 31,ప్రభాతవార్త :** మండల పరిధిలో కమ్మరచేడు గ్రామానికి చెందిన యువకవి ఎం రాజశేఖర్‌కు పురస్కారం లభించింది. ఆదివారం సత్యసాయి జిల్లా హిందూపురంలోని కెహెచ్ ప్యారడైస్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన కన్నడ సాహిత్య సమ్మేళనంలో పురస్కారం అందుకున్నారు. తీరని నీటికష్టాలు అనే విభిన్నమైన అంశంపై తనదైన శైలిలో కవితగానం చేసినందుకు గాను కన్నడ సాహిత్య పరిషత్ ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్షులు



అంజన్‌కుమార్,కవిసమ్మేళనం సభ అధ్యక్షులు డాక్టర్ శివన్నలు జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా యువకవి రాజశేఖర్‌ను గ్రామస్తులు, బంధుమిత్రులు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ వేడుకలు

**ఆలూరు,మార్చి 31,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్‌సిఎం,హోసన్న,ఓరేబు మందిరాలతో పాటు మండల పరిధిలోని మొలగవల్లి కొట్టాలు,హత్తిబెళగల్, హులేబీడు, ముద్దనగేరి,కురువల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఆలూరు సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ పాల్ బెనోహర్ బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువలో మరణించిన మూడవరోజు తిరిగి లేచిన రోజును యావత్ దేశం ఈస్టర్ పండుగగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దేవదానం,కోశాధికారి సుకుమార్,సభ్యుడు విజయరాజ్,వినోద్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## దళారి వ్యవస్థ లేని ప్రభుత్వమే వైకాపా..

– పింఛన్లు పంపిణీకి వాలంటరీలను దూరంగా పెట్టింది టీడీపి..



**కందుకూరు/కామనదొడ్డి(కోసిగి), మార్చి 31, ప్రభాతవార్త :**
దళారి వ్యవస్థ లేకుండా ప్రభుత్వం నుండి లబ్దిదారులకు పథకాలు ప్రత్యక్షంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని వైకాపా మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ఆత్మీయ పలకరింపులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కందుకూరు, కామనదొడ్డి, కడదొడ్డి, లక్ష్మినగర్‌క్యాంప్‌లలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల పార్టీ అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఆవుల శ్రీనివాసరెడ్డిలతో కలసి ఆయన ముమ్మర ప్రచారం కొనసాగించారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు.. ముఖ్యంగా జగన్ ప్రభుత్వంలో చేసిన పథకాలు అద్భుతమని ప్రజలు తమ ఆనందోత్సవాలు వెలిబుచ్చుతున్నారన్నారు.. అయితే ప్రతి నెల ఇంటిని తట్టి పింఛన్లు అందిస్తున్న వాలంటరీలను టీడీపీ నేత దూరం పెట్టేలా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో వృద్దులు పింఛన్లను అందుకునేందుకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందన్నారు..ఇంకా మంచి పాలన అందాలంటే బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని, ఇందుకోసం రెండు ఫ్యాన్లు మీద బటన్ నొక్కి తమ అభిమానాన్ని చాటుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెయి.నరసింహులు, యువ నాయకులు మఠం జగదీష్, బుల్లి నరసింహులు, కాంట్రాక్టర్ నాగరాజు, భీమ్‌రెడ్డి, నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గృహసాధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ మద్యం స్వాధీనం..

**కోసిగి, మార్చి 31, ప్రభాతవార్త :** కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం దారులపై దాడులు నిర్వహించి వారి నుండి 960 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కోసిగి సెబ్ సిఐ మహాబూబ్‌బాష ఆదివారం విలేకర్లకు తెలిపారు. జిల్లా సెబ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, ఎఈఎస్ ఆధ్వర్యంలో సెబ్ సిఐ మహాబూబ్‌బాష, ఎస్ఐ రమేష్ బాబులు తమ సిబ్బందితో కలసి గవిగట్టు క్రాస్ రోడ్డులో తనఖీలు చేపట్టగా ద్విచక్ర వాహనంపై నాలుగు బాక్సులతో సుమార్ 960 టెట్రా పాకెట్లుతో వస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నా




మన్నారు.. పెద్దతుంబళం గ్రామానికి చెందిన పెద్ద నరసయ్య అలాగే మరో వ్యక్తి బోయ రాజేష్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు..ఈ ప్రాంతంలో నిఘా ఉంచి వారిపై దాడులు చేయడం జరిగిందన్నారు. వీరి నుండి 90 ఎంఎల్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ 960 బాటిళ్లలతో పాటు ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇరువురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

## బిసిల అభ్యున్నతి తెదేపా తోనే.. సాధ్యం

**కొత్తపల్లి,మార్చి31,ప్రభాతవార్త :** బిసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే తెదేపా ను గెలిపించాలని బిసిల అభ్యున్నతి తెదేపా తోనే సాధ్యం అవుతుందని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, తెదేపానందికొట్కూర్ నియోజక అభ్యర్థి జయసూర్య అన్నారు.వారు ఆదివారం మండలం లోని శివపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు.



ముందుగా గ్రామ సర్పంచి చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి భారీగా 100 కుటుంబాలు తెదేపా లోకి చేరారు.వారికి మాండ్ర శివానందరెడ్డి తెదేపా కండవ వేసి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బిసిలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా బిసిలకు అందించే సంక్షేమా పథకాలు ఆదరణ పథకాలను రద్దుచేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.
ఈ ప్రభుత్వంలో దాదాపు 74 మంది బిసిలు హత్యగావించబడితే ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఎన్నికల మ్యానిపెస్టోలో అనేక రకాల హామిలు ఇచ్చి ఏ ఒక్కటి పూర్తిచేయలేని దుర్మార్గపుపాలన వైసీపీ ప్రభుత్వానిదన్నారు.బిసిలకు తెదేపా ప్రభుత్వంలో ఇస్తున్న కార్పోరేషన్ నిధులను సైతం జగన్ మోహన్‌రెడ్డి రద్దుచేశాడన్నారు.తెదేపా తోనే బిసిలకు రాజ్యాధికారం అందించిన ఎకైక పార్టీ తెదేపా అన్నారు.అనేక రకాల సంక్షేమపథకాలు అందించి బిసిలకు ప్రత్యేక రక్షణచట్టం ఏర్పాటు చేస్తామన్నారు.కొత్తపల్లి మండలంలో పంట పోలాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కనుక మండలంలో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటుచేసి రైతులకు సాగు,తాగు నీరు అందిస్తామన్నారు.మండలంలో తెదేపా హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి,మాజి మండల అధ్యక్షుడు జెడ్ వెంకటరెడ్డి తెదేపా నాయకులు మోహన్ యాదవ్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి విజయ కోసం అలుపెరగని ప్రచారం కొనసాగిస్తున్న కోట్ల చిత్రమ్మ



**బేతంచెర్ల,మార్చి31,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి విజయం కోసం ఆయన కూతురు, టీడీపీ యువనాయకురాలు కోట్ల చిత్రమ్మ అలుపెరగని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని 2,9వ వార్డుల్లో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, భీమేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని ఆమె అన్నారు. అన్ని రకాల అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న తన తండ్రి సూర్యప్రకాష్‌రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆమె కోరారు. వారితోపాటు ఆయా వార్డుల స్థానిక నాయకులు కె.వి.సుబ్బారెడ్డి, రామేశ్వరరెడ్డి, టైలర్ రాముడు, మోహన్ గౌడ్,లోకనాథ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి... మీ అన్న లాగా గెలిపించండి

: టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు మార్చి 31 ప్రభాతవార్త

శ్రీశైలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి ఆదరించి అన్నలాగా ప్రజలు ఆశీర్వదించాలని టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు ఆదివారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారుఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు చంద్రా రెడ్డి, వెంకట లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు చౌదరి, ఉప సర్పంచ్ బాల స్వామి, వార్డు సభ్యురాలు దామెర్ల లక్ష్మి దేవి కుటుంబాలను బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా తెలుగుదేశం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సోంపల్లి తిరుపతయ్య యువ నాయకులు సోంపల్లి వెంకట్రావు మాజీ మండల ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి మైనార్టీ నాయకులు నబి రసూల్ షఫీ బీసీ నాయకులు దగ్గుపాటి శ్రీనివాసుల ఆధ్వర్యంలో పూల వర్షంతో స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి అభ్యర్థి బుడ్డా మాట్లాడుతూ.. మా తండ్రి స్వర్గీయ మాజీ మంత్రివర్యులు బుడ్డా వెంగల్ రెడ్డి హయంలో గ్రామ అభివృద్ధిని చేసి రైతన్నలకు సాగునీరు అందించేందుకు పద్మరాజు చెరువును ఏర్పాటు చేసిన ఘనత బుడ్డా కుటుంబానికి దక్కిందని తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 6 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామంలో వేసిన సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు మరియు డ్రైనేజీ కాలువలు నిర్మించి ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష వెంకటాపురం యువ నాయకులు రాజేంద్రారెడ్డి సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి గిరిరాజు దినకర్ రావు తెలుగు యువత విభాగం నాయకులు సతీష్ బాబు శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పసిఫిల్ మున్నా హుస్సేన్ సాహెబ్ మనుమడు మోమిన్ ఇబ్రహీం కలీలుల్లా మల్లికార్జున్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## వైసీపీ సిద్దంపై టిడిపి యుద్ధం

**నందవరం, మార్చి 31, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు వైసీపీ మనమంతా సిద్ధం సభపై తెలుగుదేశం యుద్దానికి బయలుదేరిందని తెదేపా బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్, ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్‌పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మిగనూరు నియోజకవర్గం తీర్ బజార్‌లో జరిగిన ప్రజాగళం యాత్ర నందవరం మండలం ముగతి గ్రామ



తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్, ఆటోలలో ఎమ్మిగనూరులో జరగనున్న ప్రజాగళం బహిరంగ సభకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అభ్యర్థి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు ప్రజాగళం సభకు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన వైయస్ఆర్ ప్రభుత్వాన్ని అంతమొందించడానికి తరవెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈవైసీపీ అరాచకవాళ్ళను రాష్ట్రంలో అంతం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిందని అటు రాష్ట్రంలోను నారాచంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బివి నాగేశ్వర్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర ్పంచ్ బాలరాజు, సాయన్న, గుగ్గిరి నరసింహులు, దస్తగిరి, కడబూరి గడ్డమీది శ్రీను, తులసి, ధనుంజయరెడ్డి, కొండారెడ్డి, కాపు వీరారెడ్డి, వెంకటేష్‌గౌడ్, పెద్ద దౌలత్, తదితరులు తరలివెళ్లారు.

## విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సమావేశం

**నందవరం, మార్చి 31, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సాయి ఆశ్రమంలో ఆదివారం నిర్వహించారు. ఈకార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా దక్షిణ ప్రాంత రాష్ట్ర బజరంగ్‌దళ్ కన్వీనర్ తోమ కుంట ప్రతాపరెడ్డి, ఆదోని జిల్లా అధ్యక్షులు బసన్నగౌడ్, జిల్లా కార్యదర్శి జి హనుమంతరెడ్డిలు హాజరయ్యారు. పరిషత్ పెద్దలు ముందుగా జిల్లా ప్రసార ప్రచారం ప్రముఖ అధ్యక్షునిగా నందవరం కే ఉపేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సమావేశ సభలో మాట్లాడుతూ హిందూవులలో హిందూ భావాలు మేల్కోల్పాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా మేలో జరిగే హిందూ పరిషత్ శిక్షణ వర్గ సమావేశాలకు విశ్వహిందూ పరిషత్ శిక్షణ వర్గ సమావేశాలకు మండల ప్రఖండాల నుండి సుమారు మండలానికి 10 మంది చొప్పున పాల్గొనాలన్నారు. అంతే కాకుండా వేసవిలో హిందూ భావాలను గీత ప్రసారాలను గ్రామాల్లో ఏర్పాటు చేసి బాల బాలికలకు బోధించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి ధర్మగుణ కోశాధికారి పంపాపతి బజరంగ్ దళ్ జిల్లా విద్యాప్రముఖ రాఘవేంద్ర, సంఘటన కార్యదర్శి మేకల నలన్న, ఎమ్మిగనూరు ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి మురళీ, మాచాపురం ఉత్తేజిత నాయుడు, నందవరం కుమ్మరి వీరేష్, ఈరన ్న వీరేష్, వివిధ మండలాల ప్రఖండ ప్రముఖులు పాల్గొన్నారు.

## హామిలు నేరవేర్చని ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం

**కర్నూలు విద్య, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వున్న 11 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు సంబంధించి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనాటి ప్రతిపక్షనేతగా పాదయాత్రలో గల్లి గల్లిన మేం అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేస్తామని ఎటువంటి ఆర్థిక బకాయిలు పెండింగ్‌లో ఉంచమని హామిలు ఇచ్చి ఇప్పటికి ఐదు సంవత ్సరాలు ముగుస్తున్నప్పటికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలేని పెండింగ్‌లో వున్న 21 వేల కోట్లు, ఆర్థిక బకాయిలు ఇప్పటికి చెల్లించలేని ప్రభుత్వాన్ని ఓటు వేసి ఇంటికి సాగనంపాలని జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అవేదన వ్యక్తం చేశారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ప్రధాన కార్యదర్శి జనార్థన్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమం త్రిగా అనాటి ప్రతిపక్ష నేతగా అధికారంలోకి రాకముందు పాదయాత్రోల గల్లి గల్లిన మేం అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేస్తామని హామి ఇచ్చిన మేనిఫెస్టోలోచేర్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ ్చి ఐదుసంవత ్సరాలు అవుతున్నప్పటికి సిపిఎస్‌ను రద్దుచేయకపోగా దాని స్థానంలో దుర్మార్గమైన జిపిఎస్‌ను తీసుకురావడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. జిఒ నం.117ను వెంటనే రద్దుచేయాలని మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న 11 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల వారి కుటుంబాలు కలిసి 65 లక్షల మంది ఓటు అనే వజ్రాయుదంతో ఈప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈకార్యక్రమంలో గోవింద్ గోవిందనాయక్ వెంకటరాముడు, భూషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుండాలంటే రాజు బాగుండాలి

– ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



**నంద్యాల క్రైం, 31 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రం బాగుండాలంటే రాజు బాగుండాలని మీ అందరి ఆశీస్సులు తనపై, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఉండాలని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈస్టర్ పర్వదిన సందర ్భంగా నంద్యాల గిప్సన్ కాలనీలోని టీబీఆర్ చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముందుగా రెవ. విజయభాస్కర్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈసందర్భంగా ఎల్లవేళలా మీ ఆశీస్సులు మాపై ఉండాలని ఎమ్మెల్యే కోరారు. కరోనా కష్టకాలంలో అందరం అనేక ఇబ్బందులు పడ్డామని దేవుడి దయతో అందరు మరో కొత్త జీవితాన్ని ప్రారంభించామని ఇదంతా భగవంతుడి దీవెనలు, ఆశీస్సులు మనందరిపై ఉండడం వల్లనే జరిగిందన్నారు. మీ అందరి ఆశీస్సులు, దీవెనలు శిల్పా కుటుంబంపై చూపిన ప్రేమ అభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో మీ అందరు చేస్తున్న ప్రార్థనల్లో జగనన్నను, తనను గుర్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డా.మనోజ్‌కుమార్, మాజీ గౌరవాధ్యక్షుడు జర్నలిస్టు కనకరాజు, మాజీ అధ్యక్షులు బోరెల్ల ఇమ్మానియేలు, చిలకల సాల్మన్‌రాజు, మల్లెంపల్లె రాజు, ముత్యాల ప్రభాకర్, మన్నెంపల్లె రాజు, క్రిష్టపర్, ప్రస్తుత టీబీఆర్ చర్చి సభ్యుడు ఎనుమర్రి రాజు, వడ్డు ప్రతాప్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వమానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయం

**నంద్యాల టెక్కె, 31 మార్చి, ప్రభాతవార్త:** సర్వమానవాళికి యేసుక్రీస్తు మార్గం అనుసరణీయమని యేసుక్రీస్తు మరణంను జయించి పునరుత్థాడైన రోజును ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామని బిషప్ రెవ. వరప్రసాద్ తెలిపారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పరిశుద్ధ సిలువ అధ్యక్షాలయం(పెద్దచర్చి)లో ఆదివారం తెల్లవారుజామున 3.30గంటలకు జరిగిన ప్రార్థనలో బిషప్ రెవ.వరప్రసాద్ వాక్య సందేశాన్ని అందించారు. ఈ ప్రార్థనల్లో పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు. అలాగే హోసన్నా ప్రార్థన మందిరం, తెలుగు బాప్టిస్టు రక్షణాలయం, జ్ఞానాపురంలోని సెయింట్ మ్యాథ్యూస్ చర్చిలల్లో జరిగిన ప్రార్థనల్లో వేలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు.



# దళిత కౌలు రైతులను మోసం చేసిన మినుముల వ్యాపారి..?

: అధిక వడ్డీలతో గ్రామంలో బెదరింపులు.. భూకబ్జాలు
: అక్రమాలకు పాల్పడుతున్న మినుముల వ్యాపారిపై ఆగ్రహం
: పండించిన పంట మినుములు మొత్తం తీసుకెళ్లిన వ్యాపారి
: మాకు న్యాయం చేయాలంటూ దళిత కౌలు రైతుల ఆవేదన




**ఆత్మకూరు మార్చి31,ప్రభాతవార్త:** కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరతో తమ కష్టానికి ఫలితం దక్కుతుందనే ఆశతో ఎదురుచూసిన రైతన్న కష్టానికి అడుగడుగున మోసాలు, అక్రమాలు చేస్తూ ఏకంగా చేతికి వచ్చిన మినుము పంటను వ్యాపారం పేరుతో మినుములను కొనుగోలు చేసి తిరగడకు డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు దళిత కౌలు రైతులను మోసం చేసిన మినుముల వ్యాపారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధితులు పిర్యాదు చేశారు. ఆ వ్యాపారి నుంచి మేము సాగుచేసుకున్న మినుము పంటను కొనుగోలు చేసి దాదాపు రూ.4లక్షల రూపాయాలు ఎగనామం పేట్టేందుకు ఆ మినుముల వ్యాపారి సిద్దమైయ్యాడు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కురుకుంద గ్రామానికి చెందిన మొక్కజోన్న, వడ్లు, మినుముల, ఇతర పంటల వ్యాపారాలను కొనసాగిస్తూ ఓ దళారి సామ్రాజ్యాని నడిపించుకుంటూ అధిక వడ్డీలు, పేదవారి నుంచి భూకబ్జాలు బడా నేతల కన్నుసైగలో పేకాట శిభిరాలు, దళారి వ్యవస్థతో అమాయకమైన కౌలు రైతులను భయబ్రాంతులకు గురి చేస్తూ తనకు తెలసిన రాజకీయ బడానేతాలతో చేతులు కలిపి అక్రమ వ్యాపారాలు దౌర్జన్యాలు కొనసాగిస్తూ ఎంతో మంది రైతులకు వ్యాపార ముసుగులో డబ్బులు ఎగరకొట్టిన ఘనత ఈ వ్యాపారికి దక్కిందని చెప్పవచ్చు. కౌలు రైతులకు మోసం చేసి ఎద్దెచ్చగా విలాసావంతమైన జీవితంను కొనసాగిస్తూ మద్యం, విందులతో చిందులు వేస్తూ కౌలు రైతుల కష్టాని దోచుకుంటున్న స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధితులు మినుముల వ్యాపారి మోసం చేశారంటూ కౌలు రైతులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీకేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కష్టపడి పండించిన పంటకు ఫలితం లేకుండా పోవడంతో కౌలు రైతులు మినుముల వ్యాపారి చేసిన మోసానికి తగిన శిక్ష ఎస్సీఎస్టీ కేసు పోలీసులు నమోదు చేయాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. కోట్ల భూకబ్జాలు.. రేషన్ మాఫియా డాన్.. ప్రముఖ రాజకీయ పార్టీని అడ్డం పెట్టుకోని అధికార దాహంతో మేము ఏమి చేసిన కురుకుంద గ్రామంలో చెల్లుబాటు అవుతుందనే బావనతో కోట్ల భూకబ్జాలు చేస్తూ అధికారంను అడ్డుపెట్టుకోని రేషన్ మాఫియా డాన్ అవతారం ఎత్తి ఓ డీలరు ఇష్టారాజ్యంగా అక్రమాలకు తెరవేస్తున్నారు. ప్రస్తుతం ఓ పేద కుటుంబం నుంచి భూమిని కబ్జా చేసి తన పేరుపై వ్రాయించుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. గత కొని నెలల నుంచి రేషన్ మాఫియాను కొనసాగిస్తున్న ఈ డాన్ అధికార పార్టీ నేతల కనుసైగలో కొనసాగిస్తూ ముందుకు వెళ్తూన్నారు. తన ఇంటి సమీపంలోని కొందరు సీసీ కెమెరాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయంటూ ఆ సీసీ కెమెరాలు తొలగించాలని రేషన్ మాఫియా డాన్ వెళ్లి భయబ్రాంతులకు గురి చేసిన్నట్లు మరో సమాచారం. కోట్ల భూ కబ్జాలు అవినీతి అక్రమాలు రేషన్ మపియాతో పాటు ఇతర వ్యాపారాలను కొనసాగిస్తూ ఇలాంటి వ్యాపారులకు అడ్డంగా ఉంటూ అధికారులు మేము చెప్పిందే వేదం అంటూ ముందుకు వెళ్తున్న ఇలాంటి అక్రమార్కులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆ గ్రామప్రజలు, దళిత కౌలు రైతులు పేద ప్రజలు వాపోతున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసిపి అభ్యర్థి విరుపాక్షి..!



**హొళగుంద,మార్చి 31,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలో వార్డుమెంబర్ భాష ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి పాల్గొన్నారు. ముందుగా హొళగుందలోని చిన్నమసీదులో ఒకపొద్దును విరమించుకున్న ముస్లిం మతపెద్దలు,సోదరులతో కలిసి విరుపాక్షి నమాజ్‌లో పాల్గొని మసీదు పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో హిందూ,ముస్లిం మద్య ఇఫ్తార్ విందు సోదరభావాన్ని పెంపొందిస్తుందన్నారు. హిందూ,ముస్లింల మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత ముస్లింలకు పెద్దపీఠ వేసిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. వైసిపి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కావున ముస్లిం సోదరులు వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,వైసిపి సీనియర్ నాయకులు శేషప్ప,చిన్నమసీదు ముతువల్లి షాలీఫకృద్దీన్‌సాబ్,మచ్చావలి,షాలీఫజల్ సాబ్, బిటి వలి,షాలీషఫీర్,సర్పంచ్ తనయుడు పంపాపతి,వెంకటేష్,రఫిక్,రహంతుల్లా,దొడ్డబసప్ప,హనుమప్ప, ఎస్‌కె గిరి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం..!

– సిఎం జగన్‌ను కలిసిన మండల వైసిపి నేతలు



**పెద్దకడుబూరు,మార్చి 31,ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని వరుసగా నాల్గవసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తమ్‌రెడ్డి,మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి,రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి,యువ నేత గజేంద్రరెడ్డిలు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆద్వర్యంలో మండల వైసిపి నేతలు సిఎం జగన్‌ను బస్సుయాత్ర క్యాంపు నందు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నేతగా ప్రజాభిమానంతో బాలనాగిరెడ్డి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నాల్గవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2019ఎన్నికల్లో ఎమ్మెల్యేకు పెద్దకడుబూరు మండలం నుండి 10వేల మెజార్టీ ఇచ్చామని ఈసారి కూడా 15వేల మెజార్టీ ఇస్తామన్నారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరోసారి వైసిపిని అధికారంలోకి తీసుకొస్తాయన్నారు.

## కన్నడీగులకు నీ క్యాప్‌లు పంపిణి



**పాములపాడు,మార్చి 31,ప్రభాతవార్త:** శ్రీశైలభ్రమరాంభ మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక మహారాష్ట్ర నుండి కాలినడకన వేళ్ళే కన్నడీగులకు వైకాపా మండల అధ్యక్షులు జి.రామలింగారెడ్డి జూటూరు గ్రామానికి చెందిన బలిజ నాగేంద్ర ఆధ్వర్యంలో రూ.25 వేలు విలువ చేసే నీ క్యాప్‌లను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మధుసూదన్‌రావు, ఆర్.ఎస్.గోపాల్, మద్దిలేటి, ఉపేంద్ర, శ్రీనువాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**పెద్దకడుబూరు,మార్చి 31,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సిఎస్‌ఐ,ఆర్‌సిఎం చర్చిలలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. క్రీస్తు సిలువకు బలై మూడవరోజున పునరుత్తనుడై సజీవంగా లేచినందున క్రైస్తవ సోదరులు తెల్లవారుజామున 5గంటల నుండే ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్లు ముత్తు మనోహర్‌బాబు,సంజీవరావులు మాట్లాడుతూ మానవాళి చేసిన తప్పిదాల కోసం క్రీస్తు సిలువకు బలి అయ్యాడని ఆయన సజీవంగా పునరుత్తనుడై లేచినందున ఈస్టర్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. క్రీస్తు భోదనలు క్రైస్తవులు ఆచరించాలని అందుకు అనుగుణంగా సమాజంలో నడుచుకోవాలన్నారు. ప్రతి క్రైస్తవుడు క్రీస్తు చూపిన మార్గంలో నడవాలన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి.

## జింకల సమస్య నుండి రైతులకు శాశ్వత పరిష్కారం కల్పిస్తా..

– ఆలూరు నియోజకవర్గ జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొఫెసర్ షేక్షావలి



**ఆలూరు,మార్చి 31,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే జింకల సమస్య నుండి రైతులకు శాశ్వత పరిష్కారం కల్పిస్తానని ఆలూరు నియోజకవర్గ జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొఫెసర్ షేక్షావలి అన్నారు. ఆదివారం పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయం నుండి ఉమా కళ్యాణ మండపం వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం నుండి జై భారత్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన జైభారత్ పార్టీ అధినేత జెడి లక్ష్మీనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం సస్యశామలం కావాలంటే వేదావతి ప్రాజెక్టు,నగరడోన రిజర్వాయర్లు పూర్తయితే సాధ్యమవుతుందన్నారు. ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి తాగు,సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తామన్నారు. ఆలూరు మండలానికి ఆర్టీసి డిపో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. హాలహర్వి,నేమకల్ వద్ద అమ్మాయిల కొరకు ఇంటర్,డిప్లమా, ఐటిఐ,డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. గూళ్యంలో జనరల్ హాస్పిటల్ నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో హొళగుంద నుండి వయా హెబ్బటం మీదుగా ఆదోనికి వెళ్లే రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. దేవనకొండ,ఆస్పరి మండలాలకు పాల్‌టెక్నికల్,వెటర్నరీ కాలేజీలే ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు రానున్న ఎన్నికల్లో టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైభారత్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

– చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు – భక్తిగీతాలతో ఆధ్యాత్మిక సందడి – దైవ సందేశం వినిపించిన పాస్టర్లు

**దేవనకొండ,మార్చి 31,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని సియోను ప్రార్థన మందిరం, సిఎస్‌ఐ,రాతనతో పాటు మరికొన్ని గ్రామాల్లోని ప్రార్థన మందిరాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి మద్యాహ్నాం వరకు చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆధ్యాత్మిక భక్తి గీతాలతో క్రీస్తు మహిమలను పాటల ద్వారా కొనియాడారు. అనంతరం తుగ్గలి చర్చిలో పాస్టర్ సుధాకర్‌బాబు,రాతనలో సువర్ణరావు,సిఎస్‌ఐ చర్చిలో విజయబాబులు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ గ్రంథంలో నుండి కొన్ని లేఖనాల ఆధారంగా దైవ సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు మరణాన్ని గురించి బైబుల్ గ్రంథంలో ఇమిడి ఉన్న మర్మాలను వివరించారు. ఈస్టర్ అనగా పునరుత్తాన దినమని ఏసుక్రీస్తు గుడ్‌ఫ్రైడే రోజున మానవాళి పాప పరిహారం నిమిత్తం ఏసుక్రీస్తు భూమిపై అవతరించారని మానవాళి పాపాలను క్షమించడానికి ఆయన గోల్గొత కొండపై కలువరి సిలువలో తన ప్రాణాన్ని అర్పించి మూడవ దినం మృత్యుంజయుడై సమాధి నుండి సజీవంగా తిరిగి లేచారని బైబిల్ గ్రంథం చెబుతోందన్నారు. ప్రేమ సహనం శాంతి పంచిన కరుణామయుడు క్రీస్తు అని ఆయన ప్రేమస్వరూపుడని ఆయన చూపిన మార్గంలో నడవాలని భోదించారు.

## అభివృద్ధిని విస్మరించిన వైసిపి ప్రభుత్వం



**దేవనకొండ,మార్చి 31,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆలూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం దేవనకొండ టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తానని తెలియజేశారు. చంద్రబాబునాయుడు పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతిఒక్కరు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం దేవనకొండలోని సీతారాముల వాల్మీకి మహర్షి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,రామదాసు గౌడ్, రామారావునాయుడు,కప్పట్రాళ్ల మల్లికార్జున,ఆకుల వీరేష్,మల్లికార్జునగౌడ్,మల్లయ్య,రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్‌లు భాస్కర్,మహేశ్వర్‌రెడ్డి,శివరామప్ప,ఎంపిటిసి తిమ్మప్ప,మల్లేపల్లి రంగడు,బండ్లయ్య,రాజాసాహెబ్,రాజగోపాల్‌గౌడ్,నాగేశ్వరరావు,గిడ్డయ్యగౌడ్, నాగేష్,లక్ష్మన్న,కాసీమన్న,రామాంజనేయులు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువకవి దుంపాల వీరేష్‌కు ఘనసన్మానం




**పెద్దకడుబూరు,మార్చి 31,ప్రభాతవార్త :** మండల పరిధిలో నాగలాపురం గ్రామానికి చెందిన యువకవి దుంపాల వీరేష్‌కు అనంతపురం జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ నిర్వహించిన 8వ కన్నడ సాహిత్య సమ్మేళనంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. సన్మానంతో పాటు జ్ఞాపికను కూడా అందించారు. ఈ సందర్భంగా యువకవి వీరేష్ మాట్లాడుతూ కెహెచ్ ప్యాలెస్ వేదికగా కన్నడ సాహిత్య పరిషత్ నిర్వహించిన సమ్మేళనంలో 'వలసలు' అనే అంశంపై కవితను అందచేశానన్నారు. ఈ కవితను కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షులు అంజన్ కుమార్ గుర్తించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను సన్మానం చేయడం జరిగిందన్నారు. అందరికి సహకారం ఉంటే భవిష్యత్తులో కూడా ఇంకా మంచి కవితలు రాసి మండలానికి,గ్రామానికి మంచి పేరు తీసుకొస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు,ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ యువకవికి అభినందనలు తెలిపారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి31,ప్రభాతవార్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి31,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారం నాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## శ్రీశైల పాదయాత్ర కర్నాటక భక్తులకు అన్నదానం, ఉచిత వైద్యశిబిరం



**నందవరం, మార్చి 31, ప్రభాతవార్తః** కర్నాటక నుంచి శ్రీశైలానికి కాలినడక యాత్ర భక్తులకు మండల పరిధిలోని పొనగలదిన్నె గ్రామంలో ఉచిత వైద్యశిబిరం, అన్నదానం దైవందిన్నె ప్రభుత్వ వైద్యశాల అధికారులు, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల బృందం నాల్గవరోజు ఏర్పాటు చేశారు. కర్నాటక నుంచి బాగల్‌కోట్, విజయపుర జముఖండి గదగ్ దార్వాడ్ హునగుంద, ఇలకల్ భక్త సముహం వివిధ మార్గాల్లో ఉగాది నాటికి చేరుకునేలా ఏప్రిల్ 9 వరకు 10 రోజుల పాటు తమ మొక్కులు తీర్చాలంటూ పాదయాత్రకు అంకురార్పణ గావించారు. మల్లయ్య విగ్రహాన్ని మోసుకొని కాలినడకన కొంత మంది యువకులు కాళ్ళకు కర్రలు కట్టుకొని నడుస్తున్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున మూడు గంటల ప్రారంభమైన పాదయాత్ర ఉదయం 11 గంటల వరుకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగుతోంది. పాదయాత్రలో భక్తులకు అన్ని సౌకర్యాలు గ్రామ పెద్దలు భక్త బృందం ఏర్పాటు చేశారు.

## 38వవార్డులో తెదేపాకు భారీ మెజార్టీ తీసుకొస్తాం

– బుగ్గ రాముడు



**నంద్యాల, 31 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం 38వ వార్డు పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో భారీ మెజార్టీ తీసుకోస్తామని తెదేపా సీనియరు నాయకులు, బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ బుగ్గరాముడు హామీ ఇచ్చారు. ఆదివారం నంద్యాలకు వచ్చిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బుగ్గరాముడు తెదేపా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు. తెదేపా అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బైరెడ్డిని కోరగా బైరెడ్డి స్పందిస్తూ తెదేపా అధికారంలోకి రాగానే వార్డులోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు బుగ్గరాముడు తెలిపారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన వారిలో వడ్డే నాగేంద్ర, మునగాల రమేష్‌రెడ్డి, ఇమామ్ హుస్సేన్, తాడికొండ మహేష్‌బాబు, వడ్డే రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## పేరుకు కూటమి.. ప్రచారం అంత వారిదే..!




**నందవరం, మార్చి 31, ప్రభాతవార్తః** ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపితో పొత్తుపెట్టుకోవడం విధితమే. రాష్ట్రంలో పేరుకు మాత్రమే జనసేన బిజెపిల పొత్తు పెట్టుకున్నారని జనసేన మండల అధ్యక్షుడు సి ఎల్లప్ప, బిజెపి మండల అధ్యక్షుడు కేశవరావ్ దేశాయ్ తెలుగుదేశం పార్టీపై మండిపడ్డారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రజాగళం యాత్ర పేరుతో నియోజకవర్గాల్లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం కొనసాగిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం ఎమ్మిగనూరు నియోజకవర్గ తీర్ బజార్ నందు ప్రచాగళం యాత్ర చేపట్టారు. కూటమిలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి దక్కిందని టిడిపి పార్టీ అభ్యర్థిగా బివి జయనాగేశ్వర్‌రెడ్డిని కూటమి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈప్రజాగళం యాత్రకు జనసేన, బిజెపి పార్టీలను తెలుగుదేశం పార్టీ నాయకుడు జయనాగేశ్వర్‌రెడ్డి దరిదాపుల్లోకి కూడ రానివ్వకుండా, ఎలాంటి పిలుపులేకుండా ప్రజాగళం యాత్ర కొనసాగించారని జనసేన, బిజెపి నాయకులు విమర్శలు కురిపించారు. రాష్ట్రంలో మాత్రం కూటమి అనే పేరుతో గొప్పలు చెప్పుకుంటూ నియోజకవర్గాల్లో మాత్రం తమ పార్టీలను భూస్థాపితం చేస్తున్నారన్నారు. ఎమ్మిగనూరులో జరిగిన ప్రజాగళం యాత్రలో పోస్టర్‌లలో కనీసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఫోటో కూడ లేనట్టు ప్రజాగళం చేపడుతున్నారని టిడిపి నాయకులపై నిప్పులు చెరిగారు. తొందరలోనే అయా పార్టీల నాయకులు నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని తమ పార్టీలకు అన్యాయం చేసినవారిపై రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సరైన సమాధానం చెబుతామని అయా పార్టీల నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి, జనసేన ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వెల్లాల మధుసూదన శర్మ



**ఆదోనిటౌన్, మార్చి31, ప్రభాతవార్త;** పట్టణంలోని 35వ వార్డు పంజరాపోల్ కాలనీలో గోవిందమ్మ అనే పేద వృద్ధ మహిళ చనిపోవడంతో కాలనీలోని పార్టీ నాయకులు యువనేత జయమనోజ్‌రెడ్డి, కౌన్సిలర్ లలితమ్మ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జయమనోజ్‌రెడ్డి, కౌన్సిలర్ భర్త వెల్లాల మధుసూదనశర్మ గోవిందమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. మట్టి ఖర్చులకు రూ.4 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కురువ రవికుమార్, అగ్గి రాముడు, అబ్రహం, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం..!



**దేవనకొండ,మార్చి 31,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి,వైసిపి,టిడిపి,జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థులను రాష్ట్రం నుంచి తరిమికొట్టి ఇండియా కూటమి నుంచి బలపరచిన కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని,దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. ఆదివారం దేవనకొండ సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు అధ్యక్షతన విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ఈసారి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నమైనవని ప్రధానంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సమైక్యత,సమగ్ర లౌకికవాదం ప్రధానమైన హక్కులు హరించే పద్ధతులలో పరిపాలన కొనసాగిస్తున్నారని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి పరిపాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. మెజార్టీగా ఉన్న హిందువుల ఓట్లను కొల్లగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వానికి ఎదురుతిరిగి మాట్లాడితే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసి బిజెపితో జతకట్టిన పార్టీలను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నబీరసూల్,మద్దిలేటిశెట్టి,రాజాసాహెబ్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య,సయ్యద్ సుల్తాన్ సాహెబ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ,రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప, రైతుసంఘం మండల సీనియర్ నాయకులు తిమ్మప్ప,సిపిఐ మండల నాయకులు ఈరన్న,రాజన్న,మహేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో వాలంటీర్ల సేవలు నిలుపుదల.. అమానుషం..!

- రాజకీయ కక్షలతో టీడీపీ, జనసేన, బీజేపీ కుట్రలు
- దళితులపై చంద్రబాబునాయుడు వివక్షత : ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**నంద్యాల క్రైం, 31 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టి నుండే ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాల్లో భాగంగా సచివాలయ వ్యవస్థ, వాలంటరీ విధానం ద్వారా ప్రజల ముంగిటకు ప్రజా సేవలను అందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ల ఎన్నికల కమిషన్ నిర్ణయం ద్వారా పెన్షన్ తీసుకునే అవ్వ తాతలకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లపై తీసుకున్న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని పున: సమీక్షించాలని కోరారు. ఇది కేవలం జగన్మోహన్‌రెడ్డిపై రాజకీయకక్షతో ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ చేస్తున్న కుట్ర అన్నారు.



గతంలో వాలంటీర్లపై జనసేన పవన్‌కళ్యాణ్ అనేకమార్లు అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. నేడు ఎన్నికల కమిషన్‌కు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సహాయంతో చంద్రబాబు ఫిర్యాదు చేయించారని తెలిపారు. వాలంటీర్లతో సంక్షేమ పథకాలను పంపిణీ చేయకుండా ఈసీ తీసుకున్న నిర్ణయం ఎంతో బాధాకరంగా ఉందనా న్నరు. చంద్రబాబు కుట్రపూరిత వ్యవహారంతో రాష్ట్రంలో ఉన్న అవ్వ తాతలు, దివ్యాంగులపై ప్రభావం చూపుతుందని తెలిపారు. అలాగే వైసీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వడంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్మోహన్‌రెడ్డి సామాన్యులకు టికెట్లు ఇస్తూ సామాజిక న్యాయానికి కట్టుబడి సరికొత్త సాంప్రదాయానికి నాంది పలికారని తెలిపారు. ఈనాటికి టీడీపీ నాయకులు చంద్రబాబు పేదలపై వివక్షత చూపడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేదలపై, దళితులపై అక్కసుతో చంద్రబాబు మాట్లాడడం సరైంది కాదన్నారు. శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజనేయుడు విద్యావంతుడని ఎంఏ, బీఈడీ చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిగా ఉంటూ తన కుటుంబాన్ని పోషించుకునేందుకు ఆత్మాభిమానంతో పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఒక దశలో చంద్రబాబు కన్నా పై చదువులు చదివిన వాడని పేర్కొన్నారు. పేద కార్మికులు దళితులు ఎన్నికల్లో, చట్టసభల్లో కూర్చునేందుకు పనికిరారని చంద్రబాబు కించపరిచే వ్యాఖ్యలు చేయడం తన పెత్తందారీ పోకడలకు నిదర్శనం అన్నారు. నంద్యాలలో ఎన్నికల నేపథ్యంలో ఉన్న నిబంధనల మేరకు పట్టణంలో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని తమ వ్యాపారాలు ముగిసిన తర్వాత నగదును తీసుకెళ్లే సమయంలో తనిఖీలు చేసి ఇబ్బందులకు గురి చేయడంతో వారు రోడ్డెక్కి ఆందోళన చేశారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకునేలా కోరడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులకు తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, ఆదిరెడ్డిలు పాల్గొన్నారు.

## వివాదాస్పద పోష్టులపై.. గ్రూపు అడ్మిన్‌పై చర్యలు -సిఐ

**నందికొట్కూరు, మార్చి 31,ప్రభాతవార్త:**



సోషల్ మీడియా మరియు ఇతరులు వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగత పోష్టులు, వీడియోలు, రెచ్చగొట్టే వ్యాఖ్యాలు పెడితే అడ్మిన్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావున అడ్మిన్ అప్రమత్తంగా ఉండి వాటిని తొలగించాలని రూరల్ సి.ఐ. ఓ.విజయబాస్కర్ తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతు ఎన్నికల వేళ సోషల్ మీడియాలో అడ్మిన్ భాధ్యతలపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలలిచ్చారని వాటిని గ్రూపు అడ్మిన్లు పాటించాలని, ఎన్నికలవేళ తప్పుడు సమాచారం, వ్యక్తి గత పోష్టులు, వీడియోలు పెడితే విద్వేషాలను రెచ్చగొట్టిన వారు అవుతారని, వివాదాస్పద పోష్టులు పెట్టే సభ్యులను తొలగించాలని, వివాదాస్పద పోష్టుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. అంతేకాక నియోజకవర్గంలో (సర్కిల్ పరిధిలో)ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు స్తానిక నాయకులు ప్రజలు అందరు సహకరించాలని, ఎవరైన చట్ట వ్యతిరేక కార్యాకలపాలకు పాల్పడితే ఎవరిని వదిలిపెట్టమని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.ఐ.తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..

– ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

**ఆలూరు, మార్చి 31,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని హులేబీడు రైతు కూలీల మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుంతకల్ రోడ్డు అత్తిబెళగల్ బస్టాండ్ సమీపంలో శనివారం హులేబీడు గ్రామానికి చెందిన రైతు కూలీలు ఆటోలో వెళుతుండగా ఆటో టైరు అదుపుతప్పి సుమారు 30మంది గాయపడ్డారు. అందులో ముగ్గురు మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోకన్వీనర్ వీరేష్,నాయకులు మొలగవల్లి రామాంజనేయులు, ఈరన్న,నాయకులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ ప్రార్థనలో పాల్గొన్న శాప్ చైర్మన్



**నందికొట్కూరు,మార్చి 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని ఏబియం పాలెం చర్చిలో జరిగిన ఈస్టర్ పండుగ ప్రార్థనలో శాప్ చైర్మన్ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డా.దారా సుధీర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాటాల్డఉతు యేసుక్రీస్తు పునరుజ్జీవనానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ ఎంతో ముఖ్యమైనదని సాటి మనిషి కోసం ఏసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికి అనుసరణీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరు సతీష్‌రెడ్డి,సర్పంచ్ మరియమ్మ, యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ జి,.రవియాదవ్, ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి పాలన టీడీపీతోనే సాధ్యం..!

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి



**గడివేముల, మార్చి31, ప్రభాతవార్త;** రాష్ట్రంలో అభివృద్ధి పాలన జరగాలంటే టీడీపీతో మాత్రమే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి అన్నారు. మండలకేంద్రమైన గడివేములలో ఆదివారంనాడు నాలుగో రోజు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ డోర్ టూ డోర్ ఎన్నికల శంఖారావంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించారు. గడివేముల మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి సంవత్సరం మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, ప్రతిరైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం, తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతిఒక్కరికి యేడాదికి రూ.15 వేలు అందజేత, నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3 వేలు నిరుద్యోగభృతి, బీసీ రక్షణ చట్టం గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఎలా నెట్టివేశారని, అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో దేశం సత్యనారాయణరెడ్డి, నరేంద్రరెడ్డి, వడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ, పంట రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్, షణ్ముఖరెడ్డి, ఫరూక్, ఖలీద్, శివారెడ్డి, గణేష్ రెడ్డి, ఐటీడీపీ బి.వి.ఎన్.రాజు, బాబునాయక్, సిద్ధం శ్రీనివాసులు, నారాయణరెడ్డి, బొదనం విజయ్‌భాస్కర్ యాదవ్, దుర్వేశి వైస్ సర్పంచ్ పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి, తిరుపాడు గిరిబాబు, బూజు నూరు కొత్త బోయ మల్లికార్జున, జంగిటి మల్లికా ర్జున, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపాను ఓడిద్దాం .. సంసిద్ధం కండి..!

- జిల్లా టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, మార్చి 31, ప్రభాతవార్త :** త్వరలో జరిగే ఎన్నికల్లో వైకాపాను ఓడించడానికి టీడీపీ శ్రేణులంతా సంసిద్ధం కావాలని జిల్లా టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మిగనూరులో టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలో సాగిన ప్రజాగళంకు వెళ్లి తిరిగి కర్నూలుకు వెళ్తూ కోడుమూరులో ఆయన టీడీపీ శ్రేణులను కలిసారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ శ్రేణులు డి. విష్ణువర్ధన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి శ్రేణులతో మాట్లా డారు కోడుమూరు అసెంబ్లీ స్థానంకు బరిలోకి దిగిన టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కోడుమూరులో ఇంత వరకు ప్రాతినిధ్యం వహించిన వారంతా ఇక్కడ చేసిన అభివృద్ధి ఎమైన ఉందా అని ప్రశ్నించారు. అందుకే ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కోడుమూరులో పచ్చజెండా ఎగురవేయాలని ఈ భాద్యత మీపై ఉందన్నారు. ఆయనను కలిసిన వారిలో కోడుమూరు టీడీపీ



నాయకులు జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షుడు లింగం బాలక్రిష్ణయ్య,లింగం లక్ష్మయ్య, బడెసాగౌడ్,బోయ రంగన్న,బోయ గంగన్న,ముస్లీం మైనార్టీ ఖాజా,చిలుకూరి వెంకటేష్,రమేష్ శెట్టి,బంకు గిడ్డయ్య, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో హుసేన్ సాహెబ్ కుటుంబానికి ప్రత్యేక స్థానం కల్పిస్తా

: టిడిపి అభ్యర్థి బుడ్డా సమక్షంలో మోమిన్ కుటుంబం టిడిపిలో చేరిక..



**ఆత్మకూరు మార్చి31,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో మోమిన్ హుసేన్ సాహెబ్ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తానని మాజీ ఎంఎల్ఏ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం దివంగత మోమిన్ హుసేన్ సాహెబ్ చిన్న కుమారుడైన మోమిన్ షఫివుల్లా మనవడు అంజుమన్ ఏ ఖబరస్తాన్ కమిటి గౌరవ అధ్యక్షులు మోమిన్ ఇబ్రహీం ఖలీలులా ్ల, అధ్యక్షులు మోమిన్ ఇబ్రహీం, ఖలీలుల్లా, ఉపాధ్యాక్షులు నాయబ్ సయ్యద్, అసదుల్లా, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు బైరాపురం రహం, బైరాపురం షేక్షావలి, షేక్.రసూల్ మియా, సయ్యద్ ఖాదర్‌బాషా, మిద్దె జహంగీర్ బాష, సయ్యద్ షాషావలి, మోమిన్ ఆరిఫ్, మోమిన్ ఫర్హాతుల్లా, మోమిన్ అహమ్మద్ హుసేన్, మోమిన్ జబివుల్లా, పఠాన్ అమ్రుల్లా, కలిం ఖాద్రి, కట్టుబడి మాబాషా, కట్టుబడి లాలు, వలితో పాటు మోమిన్ కుటుంబ సభ్యులు బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పస్పిల్ మునా ్న, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నాగూర్‌ఖాన్, పారిశ్రామికవేత్త రేడియం నూర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కలిముల్లా, ఎస్ఎస్.హిదాయతుల్లా, ఎస్ఎస్. రహంతుల్లా, ఎస్ఎస్.జిలాని, ఆసర్ నూర్‌బేగ్, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, బి.అన్వర్, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో నిరుపేదలకు సముచిత స్థానం కల్పించిన జగనన్న-పత్తికొండ ఎమ్మెల్యే

**వెల్దుర్తి, మార్చి31,ప్రభాతవార్త** రాజకీయాల్లో నిరుపేదలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని చెరుకులపాడు గ్రామంలో ఆదివారం ఆమె ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగనన్న శింగనమల నియోజకవర్గంలో దళిత కుటుంబానికి చెందిన ఓ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. అయితే ఆ ప్రకటనపై గత 3 రోజుల కిందట నారా చంద్రబాబునాయుడు బహిరంగంగా మాట్లాడుతూ ఒక టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని అవహేళనగా మాటా ్లడడం తగదన్నారు. మీలాగా ధనికులకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం మీ అలవాటయితే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను అసెంబ్లీకి పంపడం జగనన్న అలవాటన్నారు. మీకు బిసిలు, ఎస్సీలు, పేదలు పల్లకి మోసేవారుగానే ఉండాలా అని



ప్రశ్నించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా నిష్పాక్షంగా సంక్షేమపథకాలను నిరుపేదలకు చేరేలా క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న వాలంటీర్లంటే ఎందుకు మీకు భయం అన్నారు. ఫించన్ పంపిణీ వారి చేత పంపిణీ కాకుండా మీరు ఫిర్యాదులు చేయించి ఆపించలేదా అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైకాపా 175కు 175 సీట్లు గెలవడం ఖాయమన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో సిఎం జగనన్న బస్సు యాత్ర పర్యటన విజయవంతానికి కృషి చేసిన నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. పత్తికొండ నియోజకవర ్గంలో చాలా ఏళ్లగా పరిష్కారం కాని సమస్యలన్నీ పరిష్కరించి, అభివృద్ధి పనులు చేసి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజల దగ్గరకు మరోసారి వెళ్లి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రజలను ఆమె కోరారు. తనను మరోసారి మీ ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరేందుకు ఏప్రిల్ 1 నుంచి 4 రోజుల పాటు ఇంటింటి ఎన్నికల ప్రచారానికి సిద్దమయ్యామన్నారు. వైకాపా శ్రేణులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మెన్ కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, నాయకులు బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సా పురం క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

: ఈఓ పెద్దిరాజు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి31,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఏప్రిల్ 06 వ తేది నుండి 10 వ తేది వరకు 6 రోజులపాటు జరుగుతున్న నేపధ్యాంలో ఆదికారులు,సిబ్బంది నిరంతరం అప్రమత ్తంగా ఉండాలని దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ఆదేశించారు. కాగా ఆదివారంనాడు ఉగాది ఏర్పాట్లపై సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో కలియతిరిగారు. ఈ క్రమంలోనే వారు మాట్లడుతూ భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు తమ సిబ్బందిని సమన్వయ పరుస్తూ ఆయా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. క్షేత్రపరిదిలో అన్ని వైపుల మంచీనిటి ఏర్పాట్లు ఉండాలని అన్నారు. అదే విధంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటున్నా కారణంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందిగా కొనసాగించాలన్నారు. కాగా ఎండ తీవ్రత రోజురోజుకు అధికమవుతున్న నేపధ్యాంలో ఆరు బయలు ప్రదేశాలలో చలువ పందిళ్లు వేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కంటే కూడా మరిన్ని అదనపు ప్రదేశాలల్లో కూడా ఈ చలువపందిర్లు ఉండలన్నారు. చలువ పందిర్ల వద్దకు నిరంతరం మంచీనిటి సరఫరాకు ట్యాంకర్ల ద్వారానే కాకుండా వాటర్ ప్యాకెట్ల రూపంలో కూడా చేపట్టాలని సూచించారు. క్షేత్రపరిదిలో పలు చోట్ల అన్నదానం చేసు ్తన్న స్వచ్ఛంద సేవా సంస్థలకు దేవస్థానం తరుపున అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అన్నదాన ప్రదేశాలలో తగినంత లైటింగు ఏర్పాటు కూడా చూడలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ పకడ్బందిగా కొనసాగించలన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు డంపుయార్డుకు తరలించేందుకుగాను అదనంగా కూడా ట్రాక్టర ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుఖాణాదారులు ఆయా వస్తువులను అధికరేట్లకు విక్రయించకుండా ఎప్పటికప్పుడూ తగు తనిఖీలు చేస్తుండాలని రెవిన్యూ విభాగంను ఆదేశించారు. కేంద్రాలలో సేవలు అందిస్తున్న స్వచ్ఛందసేవకులు భక్తులు అడిగిన సమాచారాన్ని వివరంగా తెలియజేస్తుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ వి.రామకృష్ణ, ఇంచార్జ్ డిఈఈ పి.వి.సుబ్బారెడ్డి, చంద్రశేఖరశాస్త్రి, సహాయ ఇంజనీర్లు రంగప్రసాద్, భవన్, ప్రణయ్, ఉద్యానవన అధికారి లోకేష్, తదితరలు పాల్గొన్నారు.

## కోడ్ ఉల్లంఘనపై కొరడా రూ 2.49కోట్లు సీజ్

– కలెక్టరు శ్రీనివాసులు

**నంద్యాల, మార్చి 31,ప్రభాతవార్తప్రతినిధి :**



ఈ నెల 16వ తేది నుండి ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నాటి నుండి ఇప్పటి వరకు (31-3-2024) వరకు జిల్లాలో ఎన్నికలప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై రూ 1.74కోట్లు నగదరు రూ 59లక్షలు విలువ చేసే మద్యం రూ 16లక్షలు విలువైన వస్తువులు మొత ంత కలిసి 2.49కోట్లు స్వాదీనము చేసుకునిసీజ్ చేయడము జరిగిందని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు అదివారము చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరుస్తున్నామని ఎంసిసి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహిరిస్తునట్లు అయన చెప్పారు. సభలు సమావేషాలు ఊరేగింపులు ఎలాంటి కార్యక్రమాలకైనా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. సువిదా యాప్ ద్వారా అనుమతులు మంజూరుచేయడము సి.విజల్ యాప్ ద్వారా పిర్యాదులు స్వీకరించి 100నిమషాల్లో పరిష్కారించడము జరుగుతుందన్నారు. ఎఫ్‌యస్‌టి యస్‌యస్‌టి పోలీసుఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టరు వివరించారు. సామాన్య ప్రజలు మరియు వ్యాపారస్తులు ఎన్నికల దృష్ట్యా ఇబ్బందులు పడకుండా క్రింది సూచనలు పాటిచాలని విజ్ఞప్తి చేశారు. యాభైవేల రూపాయలు మరియు అంతకు మించి నగదు తీసుకుని వెళ్ల వారు సంబందింతరశీదు మరియు అదారాలు వెంట తీసుకుని వెల్లగలరని చెప్పారు. విలువైన వస్తువులు మరియు వ్యాపార పరమైనవస్తువులు సరుకులు తీసుకుని వెళ్లేటప్పుడు వాటికి సంబదించిన జియస్‌టి రశీదు తప్పకుండా తీసుకుని వెళ్లాలని చెప్పారు. ఎన్నికలవిదుల్లో ఉన్న అదికారులు జప్తు చేసిన నగదు మరియు వెలువైన వస్తువులుతమకు చెందినదేనిన ధృవీకరిప్తు సంబందిత అపన్ని అదారాలతో నిరూపించగలిగితే కింద విదముగా వాటిని తిరిగి మరలా పొందవచ్చున్నారు. పదిలక్షలుపైన విలువైన నగదు కాని వస్తువులు కాని అదాయపు పన్ను నోడల్ అదికారి ద్వారా తిరగి పొందవచ్చుజిల్లా ప్రజలందరూ ఎన్నికల కోడ్ అమలుల్లో ఉన్నన్ని రోజులుపై సూ,నులు పాటిస్తూ జాగ్రత్తగా వుండాలని కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అదికారి చెప్పారు.

## సంచార జాతుల సంక్షేమం జగనన్నకే సాధ్యం

– కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, మార్చి 31, ప్రభాతవార్త :** సంచార జాతుల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బుడగజంగాల కాలనీలో 32 సంచార జాతుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వం అందజేసిన పథకాల పోస్టర్‌ను వైకాపా నేతలతో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో సంచార జాతులను గుర్తించిన దాఖలాలు లేవని, ఆంధ్రరాష్ట్రంలోనే జగనన్న సంచార జాతులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత వైకాపాకే సాధ్యమైందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అనగారిన కులాల సంక్షేమం కోసం పాటు పడే వైకాపాకే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్, స్థానిక వైకాపా నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి, జీతూరి ప్రవీణ్ కుమార్, బి.క్రిష్ణారెడ్డి, బి.రమేష్ నాయుడు, రవికుమార్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బుడగజంగాల సంఘం నాయకులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో టీడీపీలో చేరికలు...

**బనగానపల్లెరూరల్, మార్చి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో వైకాపాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైకాపాను వీడి తేదేపా తీర్ ్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు తేదేపాలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి తానే స్వయంగా తేదేపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిస్థానం కల్పించడమే కాకుండా వారందరికి తేదేపా ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మండలంలోని రామతీర్థం గ్రామం వైకాపాకు చెందిన చాగలమర్రి రామకృష్ణుడు, చాగలమర్రి రమణ, తుపాకుల ప్రసాద్, తుపాకుల సుధాకర్,



పోలం శేఖర్, కోవెలకుంట్ల ఆజాం, సులం వెంకటేశ్వర్లు, ముల్లా మాలి, ముల్లా మహమ్మద్ గౌస్, ద్వారశి శ్రీను, కందుకూరి భాస్కర్, రేవనూరు పెద్ద ఉసేన్‌సా, మర్రి చిన్న మద్దిలేటి, మర్రి మదన్‌గోపాల్, మర్రి మద్దయ్య, షేక్ అబ్బాస్, ఈడిగ రామాంజనేయులు, చాకలి ఆంజనేయులు, చాకలి ఈశ్వరయ్య, చాకలి నరసింహులు, పెద్ద వలి, చాగలమర్రి ఉసేనప్ప, డొల్లు జంగమయ్య, డొల్లు గోపాల్ తదితర 50 కుటుంబాలు స్వచ్ఛందంగా మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు.

**టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఇల్లూరు కొత్తపేట వాసులు :** బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చెందిన పలువురు వైకాపాకు చెందిన నాయకులు ఆదివారం వైకాపాను వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో తేదేపా తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిన వారిలో సయ్యద్ చాంద్‌బాషా(జూనియర్ జగన్), అలీ ఉసేన్, నాదాలీ, సుభాన్, జహంగీర్ బాషా, శివరామమూర్తి, లాలు, శ్రీను, పాంషాఅలీ, భాషా, రహమతుల్లా, కార్పెంటర్ నూర్ మహమ్మద్, వెల్డింగ్ ఖాసీం, సాయిబాబా, దొడియం ఖాసీం, తలారి మధు, నాగేంద్ర, దస్తగిరిలతోపాటు తదితర 20 కుటుంబాలు వైకాపాను వీడి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో స్వచ్ఛందంగా తేదేపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత ్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని అలాగే మన రా ష్ట్రానికి ఎలాంటి నూతన పరిశ్రమలు రాక రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్నారని, రైతన్నలు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక అప్పులపాలవుతున్నారన్నారు. పేదలకు అవసరమైన నిత్యవసరాలు ధరలు ఆకాశన్నంటడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు. తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతోనే మన రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెంది రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందని రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే అది ఒక తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని అలాగే బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలంటే మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నమ్మి తేదేపాలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుతోనే మన రాష్ట్రంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం సాధ్యమవుతుందని కావునా రానున్న ఎన్నికల్లో అందరం సమిష్టిగా పనిచేసి తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.